తెలంగాణ
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ సంపుటి : 2 సంచిక : 290 ఆదివారం 13- 04 - 2025 పేజీలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209

# భూ భారతి పోర్టల్

## ప్రారంభానికి ముహూర్తం ఫిక్స్



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 12, 2025: భూ భారతి పోర్టల్‌ను రైతులు, ప్రజలకు తీసుకొస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. దీనికి సంబంధించిన ముహూర్తం ఖరారయ్యింది. ఏప్రిల్ 14న భూ భారతి పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం(14 ఏప్రిల్) ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఆందోళనలకు దిగుతున్న కాంగ్రెస్, ఎంఐఎం, పర్సనల్ లా బోర్డ్

**తెలంగాణ ముచ్చట్లు :** వక్ఫ్ కొత్త చట్టం దేశమంతటా కలకలం సృష్టిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో సైతం వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ ముస్లిం నేతలు ఈ ఆందోళనలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఈ రోజు సాయంత్రం ఆల్ ఇండియా ముస్లిం లాబోర్డు సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం. అయితే.. దేశంలోని కొన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్న ఈ బిల్లుపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇప్పటికే కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ఈ బిల్లు ఆవశ్యకతపై స్పష్టమైన వైఖరిని తెలియజేశారు.ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని అమిత్ షా చెప్పుకొచ్చారు. వక్ఫ్ బోర్డు పేరుతో దేశంలో భారీ దోపిడీ జరుగుతోందని, ఈ దోపిడీని అరికట్టేందుకే సవరణలు చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయసభల్లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు-2025పై కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటు అంశాన్ని సైతం ఒవైసీ సుప్రీంలో సవాల్ చేశారు. బిల్లులో అంశాలు ముస్లింల సమాజ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేలా ఉన్నాయని ఒవైసీ తనదైన శైలిలో మండిపడ్డారు.

నిన్న హైదరాబాద్-పాతబస్తీ మక్కా మసీదు ప్రాంతంలో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొంతమంది యువకుల నిరసన చేపట్టారు. వక్ఫ్ బిల్లును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల నడుమ ఈ నెల 19న హైదరాబాద్‌లో ఎంఐఎం బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ నెల 23న చలో హైదరాబాద్‌కు ముస్లిం మతపెద్దల పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణ బిల్లు రద్దు చేసే వరకూ తమ పోరాటం ఆగదని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సభ్యులు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో వక్ఫ్ సవరణ బిల్లుపై తర్వాతి పరిణామాలు ఎలాంటి మరిన్ని మలుపులు తీసుకుంటాయో వేచి చూడాలి.




# రోడ్డుకీడుస్తా..

**తెలంగాణ ముచ్చట్లు :** బంజారాహిల్స్, ఏప్రిల్ డబ్బులు ఇవ్వకపోతే కసి తీరేంతవరకు అతి దారుణంగా చంపేస్తానంటూ ఎమ్మెల్సీ విజయశాంతి భర్తను ఓ వ్యక్తి బెదిరించాడు. దాంతో అతడిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. విజయశాంతి భర్త ఎం. వి శ్రీనివాస ప్రసాద్‌కు నాలుగేళ్ల క్రితం ఎం చంద్రకిరణ్ రెడ్డి అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను సోషల్ మీడియాలో ప్రమోషన్స్ చేస్తానని చంద్రకిరణ్ చెప్పుకున్నాడు. పనితీరు చూశాక కాంట్రాక్ట్ ఇస్తామని చంద్రకిరణ్‌కు శ్రీనివాస ప్రసాద్ చెప్పాడు. కొద్దిరోజుల తర్వాత అనుకున్న స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో అతడితో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండా పంపించేశారు. కానీ చంద్రకిరణ్ మాత్రం తాను విజయశాంతి కోసం సోషల్ మీడియాలో పనిచేస్తున్నాని చెప్పుకుంటూ పలువురు రాజకీయ ప్రముఖుల వద్ద కాంట్రాక్టులు కుదుర్చుకున్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం.. తనకు డబ్బులను ఎప్పుడు చెల్లిస్తారంటూ శ్రీనివాసప్రసాద్‌కు చంద్రకిరణ్ రెడ్డి మెసేజ్ చేశాడు. ఎటువంటి ఒప్పందం లేకుండానే చంద్రకిరణ్ 2లో



# వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపు.



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 12, 2025: అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని 2లో

# వనజీవి రామయ్య మృతికి ప్రధాని మోదీ సంతాపం!



**తెలంగాణ ముచ్చట్లు :** జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య

# బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయానికి 3 నెలలు గడువు..



**తెలంగాణ ముచ్చట్లు :** న్యూఢిల్లీ: రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 2లో

# ఈడీ నోటీసులు




2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# వనజీవి'కి జోహార్లు

## పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది.





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఆయన భౌతికకాయాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు శనివారం సందర్శించారు. లక్షలాది మొక్కలకు జీవం పోసి ప్రాణికోటికి ప్రాణవాయువును అందించిన వనజీవి రామయ్య అనంత వాయువుల్లో కలవటం కలచి వేస్తోందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలు నివాళులు అర్పించారు. ప్రకృతి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ధన్యజీవి వనజీవి అని పేర్కొన్నారు. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని రామయ్య, జానకమ్మ దంపతులు తమ తలపాగాగా ధరించి పర్యావరణ హితం కోసం పాటుపడిన తీరు పద్మశ్రీ సాధించి పెట్టినా.. ఇలాంటి పురస్కారాలు ఎన్ని ఇచ్చినా తక్కువేనని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కంపూడి కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, యేగినాటి మాధవరావు, షేక్ జానీపాష, యాకేష్, అర్షద్, శరత్, గణేశ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

# గిరిదావర్ (2) గా జార్జి రాక!


# నేరుగా ప్రజలు సంప్రదించండి!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం జిల్లా వేంసూరు మండల రెవిన్యూ గిరిధావర్ (2) (ఆర్ ఐ) గా ఆర్ల జార్జి శుక్రవారం వేంసూరు ఇంచార్జీ తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ కు జాయినింగ్ ఆదేశాల పత్రాన్ని అందించి విధులకు హాజరయ్యారు. కార్యాలయ సిబ్బంది సాదర%శీ%గా స్వాగతం పలికారు.. జార్జి ఇప్పటి వరకు ఖమ్మంజిల్లా కారేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో గిరిధావర్ (2) గా పని చేసి వ్యక్తిగత అర్జీ పైన వేంసూరు కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్ల మాట్లాడుతూ.. మండలంలోని కల్లూరుగూడెం,గూడూరు, అడసర్లపాడు,రామన్నపాలెం, కుంచపర్తి, కేజి మల్లెల, చౌడవరం, పల్లెవాడ, ఎర్రగుంటపాడు,మొద్దులు గూడెం,శంభునిగూడెం, జయలక్ష్మీపురం, చిన్నమల్లెల, నాయకులగూడెం గ్రామాలు తమ పరిధిలోకి వస్తాయని అట్టి గ్రామాల ప్రజలు తమ రెవిన్యూ సంబంధిత సమస్యలపై నేరుగా కార్యాలయ పని వేళలలో సంప్రదించాలని, పైరవీ కారులను నమ్మవద్దని సూచించారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య బయోగ్రఫీ ఇదే..

- చెమ్మగిల్లిన అడవి.. వనజీవి రామయ్య ఇక లేదని మూగ రోదన
- వనజీవిగా, ప్రకృతి ప్రేమికుడిగా, చెట్ల మనిషిగా, కోటి మొక్కలు నాటిక వ్యక్తిగా, పద్మశ్రీ అవార్డు దక్కించుకున్న వనజీవి రామయ్య (87)





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

### ఒంటరిగా మొదలై..

రామయ్య ప్రస్థానం ఒంటరిగా మొదలైంది. చేతిలో సంచి, మాసిన పంచె, తలచుట్టూ చెట్లే ప్రాధాన్యం చెప్పే కవచం.. ఎవరెంత హేళన చేసినా వనంతోనే జనం అని గట్టిగా నమ్మారు. తనకు నచ్చిన దారిలోనే వెళ్లారు. తాను నడిచిన, దారెంటా లెక్కలేనన్ని మొక్కలు నాటారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మొక్కలు నాటడం, నాటిన వాటికి నీళ్లు పోయటం ఇదే ఆయన దినచర్య. వన పోషణ కోసం చివరకు కుటుంబం, పిలల పోషణనూ పక్కనబెటారు. పొలంలో పైరు ఎదిగేందుకు ఎరువులు తెమ్మని డబ్బులిస్తే మొక్కల కోసం ఖర్చు చేశారు. చివరకు జీవనయానంలో సొంత భూమిని అమ్ముకున్నారు. స్వచ్ఛమైన గాలి, కాయ గింజలు, చివరకు నెలకొరిగాక వంటచెరుకు అందించే చెట్టును బతికేట్టు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మొక్కల ప్రేమికుడు, నిత్యకృషీవలుడైన డాక్టర్ రామయ్య దశాబ్దాల వన దీక్షను గుర్తించిన ప్రభుత్వం 'పద్మశ్రీ' తో గౌరవించింది. ఖమ్మం జిల్లా చరిత్రలో పద్మశ్రీ పురస్కారం దక్కించుకున్న మొదటి వ్యక్తిగా చరిత్రలో అరుదైన గౌరవం దక్కించుకున్నారాయన.

1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అని కూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.

### టీచర్ పాఠంతో అంకురార్పణ

ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లికి చెందిన దరిపెల్లి రామయ్య చెట్లను ప్రాణ ప్రదంగా చూసుకునేవారు. మొక్కలు పెంచడానికి 50 ఏళ్లుగా అలుపెరగని శ్రమించారు. ఐదవ తరగతి చదువుకున్న రామయ్య.. తన టీచర్ జి.మల్లేశం ప్రభోదించిన మొక్కల పెంపకంతో లాభాలు పాఠం అతనిలో ఒక మహోత్తర కార్యానికి అంకురార్పణ చేసింది. అతడి ఆలోచనలను తన ఇంటి నుంచే ప్రారంభించారు. తన ఇంటిలోని 40 గుంటల స్థలంలో జీవనానికి ఒక చిన్న ఇంటిని నిర్మించుకొని మిగతా స్థలమంతా మొక్కలతో నింపి వాటి పెంపకానికి నడుం బిగించారు. తన నలుగురు పిల్లలతో సమానంగా ప్రతి మొక్కకు ప్రాణ ప్రదంగా చూస్తుంటూ పెద్దచేశారు. ఇంటిని చెట్లతో నింపి ఇంట గెలిచిన రామయ్య తన లక్ష్యాన్ని ఖమ్మం జిల్లాపై గురిపెట్టారు. రోడ్ల పక్కన పొదలలో కంపల మధ్య, గుట్టల మధ్య, ప్రభుత్వ కార్యాలయాలలో చర్చిలలో, మసీదులలో సాగర్ కాలవల పక్కన రైల్వే ట్రాక్ పక్కన ఒకటేమిటి కనిపించిన ప్రతి ఖాళీ స్థలంలోనూ విత్తనాలు చల్లి మొక్కలు పెంచడానికి అహర్నిశలు రామయ్య కృషి చేశారు.

వృత్తిరీత్యా కుండలు చేస్తూ, పాలు అమ్ముతూ ప్రకృతి రీత్యా వనపెంపకానికి కృషి చేసిన రామయ్య మొక్కలపై ప్రచారం చేస్తూ తనకు కనిపించిన ప్రతి ఒక్కరికి మొక్కలనే బహుమతిగా ఇస్తూ ఉండేవారు. ముందు తరాల ప్రాణవాయువు కోసం మొక్కల పెంపకమే అవసరమని ఊరూరా ప్రచారం చేశారు. వన రక్షణపై వెయ్యి వరకు వనసూక్తులు, 315 శిల్పాలపై మొక్కల చిత్రాలను చెక్కి చరిత్రకెక్కారు. ఏ మొక్కను చూపించిన ఆ మొక్క ఉపయోగాన్ని రామయ్య అవలీలగా చెప్పేవారు. సిరిమల్లె భావంత నిరారంబర జీవి రామయ్య కృషి మల్లెపూల సువాసనలా అతని ఖ్యాతి ప్రపంచానికి వెదజల్లింది.

### కుటుంబ సభ్యులకు చెట్ల పేర్లు కూడా..

వనజీవి రామయ్య చెట్లను ఎంతగా ప్రేమించేవారంటే అతని కుటుంబ సభ్యులకు పెట్టిన పేర్లే నిదర్శనం. మనవరాళ్లకు హరిత లావణ్య, చందన పుష్ప, కబంధ పుష్ప, వనశ్రీ అంటూ మొక్కల పేర్లు పెట్టారు. అలాగే తన కుమారుడు సైదయ్య, సత్యనారాయణ, కనకయ్య కూతురు సైదమ్మ వివాహాల శుభలేఖలపై వృక్షాల గురించి సమాచారం కూడా ముద్రించారు. తన ధర్మ సహచరణి జానకమ్మతో సహా ఎవరికి ఏ రోగమొచ్చినా మొక్కల ఆకులతోనే వైద్యం చేస్తుండేవారు.

### ఎన్నో అవార్డులు

వనజీవి రామయ్య చేసిన విశేష కృషికి ఎన్నో సంస్థలు పురస్కారాలు అందించాయి. 1995లో కేంద్రం వనసేవా అవార్డును అందజేసింది. 2005లో సెంటర్ ఫర్ మీడియా సర్వీస్ సంస్థ ఢిల్లీలో వనమిత్ర అవార్డును మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీపార్థసారథి భాస్కర్, అజయ్ ప్రకాశ్ సాహ్నీ, నర్సింహారావు, గిరిధర్, రాజేంద్ర నరేంద్ర నిమ్జే, శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా పలు అవార్డులు అందుకున్నారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్యకు యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ క్రమంలో రామయ్య కృషి పట్టుదలకు ఆకర్షితులైన జిల్లా యంత్రాంగం.. ఒక ద్విచక్ర వాహనాన్ని పెట్రోలు ఖర్చులకు రూ. 1,500 ఇస్తున్నారు. ఆయనైతే ప్రస్తుతం ఆ మోటార్ సైకిల్ పని చేయకపోవడంతో తిరిగి తన పాతసైకిల్ పైనే వన ప్రచారం నిర్వహించారు..

### పచ్చని పుడమి కోసం తపన

కోరుకున్నది చేయాలంటే అందుకు తగిన ఖర్చు కూడా చేయాల్సి వస్తుందని రామయ్య ఆవేదన వ్యక్తం చేసేవారు. తనకు ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం నామమాత్రంగా ఉందని, ప్రచారానికి, తన జీవనానికి నెలకు కనీసం రూ.6 వేలు చెల్లిస్తే బాగుండేదని అవేవారు. 20 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తే జిల్లాలోని అందరికీ ఉచితంగా మొక్కలు ఇచ్చేందుకు నర్సరీని ఏర్పాటు చేసే అవకాశముందనేవారు. అలాగే రెడ్డిపల్లిలోని తన ఇంటిని వనమ్యూజియంగా మార్చి ప్రజలకు చెట్ల పెంపకంపై అవగాహన పెంచవచ్చని కృషి చేస్తానని చెప్పేవారు.



# కోటి మొక్కల ప్రదాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు!

## వనజీవి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన టీజిఐడిసి ఛైర్మెన్ మువ్వా విజయబాబు!

గ్రహీత వనజీవి రామయ్య అకాల మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటు అని మువ్వా విజయబాబు పేర్కొన్నారు. శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆయన మృతి చెందటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు దశాబ్దాల కాలంగా కృషి చేశారని కొనియాడారు. కోటికి పైగా మొక్కలు నాటి పర్యావరణ ప్రేమికులకు ఎందరికో ఆయన స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడిని కోల్పోవటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఆయన భార్య జానమ్మకు , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రోలర్ స్కేటింగ్ లో స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని ప్రతిభ.

## -వీక్ష ను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య.




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** రోలర్ స్కేటింగ్ క్రీడలో స్థానిక స్మార్ట్ కిడ్జ్ విద్యార్థిని పసుపులేటి వీక్ష ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్,బ్రాంజ్ మెడల్ ను సాధించింది. ఇటీవల హైదరాబాదులో ఎల్ఆర్ఐఎస్ఎ,సిఎస్సి సంస్థ నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీలో వీక్ష రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ ను సొంతం చేసుకుంది. అలాగే ఎస్ ఎస్ రోలర్ స్కేటింగ్ అకాడమీ నిర్వహించిన పోటీల్లోనూ వీక్ష బ్రాంజ్ మెడల్ ను సాధించింది. రోలర్ స్కేటింగ్లో వరుసగా మెడల్స్ సాధిస్తున్న పసుపులేటి వీక్షను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు శనివారం అభినందించారు. పసుపులేటి వీక్షకు మెడల్స్ , మెరిట్ సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలిపారు.




# ప్రభుత్వ అధికారు ల పనితీరు కంచె సేను మేసినట్టు ఉంది.

## 65 డివిజన్ ఎల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ ఎల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల పని కంచే చేను మేసినట్లుంది అన్నారు.ఎల్లా పూర్ పరిధిలో గల సర్వే నంబర్ 316,246 లో గల భూములకు పట్టాదారులమంటూ వచ్చినవాళ్లు ఏ రకమైన పట్టాదారులు అనువంశికమా లేదా కొనుగోలుదారుల ఇట్టి భూములను ఏ విధంగా కొన్నారో గ్రామస్తులకు లేదా ఎమ్మార్వో కు, ఆర్డీవోకు, కలెక్టర్ కు పై విధంగామేము హక్కుదారులమే అని ఎందుకు డాక్యుమెంట్ పేపర్లు చూపించడం లేదు అనేది ఆలోచించినట్టయితే ప్రభుత్వ అధికారులే నిబంధనలకు నీళ్లు వదిలేసినట్టుగా పట్టాలు మార్చి ఉంటే అధికారులై ఉండి ఏ విధంగా మార్చారో పై అధికారులకు తెలియాలని అన్నారు. ఒకవేళ కబ్జా కాలంలో ఏ విధంగా ఉంటున్నాయి అని ప్రశ్నించారు. భూమి పొందిన పద్ధతి పట్టదారులైతే కబ్జా కాలంలో కూడా పట్టాదారులే అని ఉంటుంది. లేదా ఇస్సా లేదా ప్రభుత్వ భూమి అని ఉంటున్నాయి.మరి ఏ రకమైన సంబంధంతో ఈ భూములు రిజిస్ట్రేషన్ చేశారు.అధికారులకు గ్రామపంచాయతీ అంగడి, గ్రామపంచాయతీ చేపల ఫారం అని రాసి ఉన్నటువంటి వాటినీ నిబంధనకు నీళ్లు వదిలేసి చాకచక్యంగా మార్చారని అని ఆరోపిస్తున్నారు.కానీ అదే సమయంలో కలెక్టర్, ఆర్డీవోకు మున్సిపల్ కమిషనర్ కు ఎలా మార్చారనేది ఇంతవరకుఎలాంటి సమాధానం లేకుండా ఉందని ఇప్పటికైనా అధికారులు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి భూములు కార్పొరేషన్ లో కలవడం జరిగిందని ముఖ్యంగా కార్పొరేషన్ అధికారులు ఎన్. ఓ.సి.సర్టిఫికెట్ లేనిది ఎలా పట్టా చేశారు అనే ప్రశ్న ఇంతవరకు రాలేదు. ఏ అధికారి ఈ భూములు ఎటువంటి చట్టపరమైన వివాదాలలో లేవని నిర్ధారించినట్టుగా సర్టిఫికెట్ చూపించలేకపోయారు. అదే సమయంలో పై అధికారులు ఎమ్మార్వో పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాదారులు మళ్లీ పేపర్లు సృష్టించి ఎలాంటి వివాదాల్లో లేదని ప్రయత్నం చేస్తారని ఈ నిర్ధారణ సర్టిఫికెట్లు పరిశీలించి తగిన చర్యలు అధికారులపై కబ్జాదారులపై కూడా తీసుకోవాలని అధికారుల కరెక్ట్ గా ఉంటే ప్రభుత్వ భూమి కోసం ఇన్ని పోరాటాలు చేయవలసిన అవసరం లేదన్నారు.

# భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బానోతు రాములు అనారోగ్యంతో శనివారం తెల్లారిజామున మరణించడం జరిగింది. వారి భౌతిక కాయానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పూలమాలదేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామని భరోసా కల్పించారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా తన సతీమణితో కూడి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి కోటికి పైగా మొక్కలు నాటించి ఎందరికో మార్గదర్శకులు అయ్యారు. వారు మన ప్రాంత వాసి అయినప్పటికీ. వారి పేరు ఖండాంతరాలలో వ్యాపించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఎవరైనా కాలాగర్భంలో కలిసిపోవడమే కానీ నిరంతరం ప్రకృతినే ప్రేమిస్తూ, తద్వారా మానవ మనుగడ ను కాపాడుతూ చివరకు ఆ ప్రకృతిలోనే కలిసిపోయిన మహానుభావుడు వన జీవి రామయ్య అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బానోతు నరసింహా నాయక్ భూక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, సోమన్న పోయిన మల్లికార్జున్, నాగండ్ల జగ్గయ్య, అంబడిపూడి చిన్న వెంకటేశ్వర్లు ధనియాకుల రామన్న, బొగ్గారపు రామచంద్రయ్య, సేలం పుల్లయ్య బానోత్ భీముడు బానోత్ చందు,బానోత్ గోరియా బానోతు నాగులు భానోత్ బాసు,బానోతు రాము దేరంగుల తిరుపయ్య రాయల నాగ శంకర్ మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోయాం

- వనజీవి మరణం.. రాష్ట్రానికే కాదు.. దేశానికే లోటు
- మరణ వార్త.. సీఎంఓ దృష్టికి తీసుకెళ్లాను
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- రెడ్డిపల్లిలో వనజీవి రామయ్యకు ఘన నివాళులు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తన జీవితం మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం తపిస్తూ.. కోటి మొక్కలు నాటిన వనజీవి రామయ్య వంటి గొప్ప పర్యావరణ ప్రేమికుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి రెడ్డిపల్లిలో రామయ్య మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. వనజీవి రామయ్య తపనంతా.. మొక్కలు పెంచడం, సంరక్షించడమేనని.. కోటికి పైగా మొక్కలు నాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. మరణించేంత వరకు వన సంరక్షణే ధ్యేయంగా శ్రమించి.. భావితరాలకు స్ఫూర్తి నింపారని అన్నారు. అలాంటి మహానుభావుడి మృతి రాష్ట్రానికే కాదు.. యావత్తు దేశానికే లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య మరణ వార్త విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లామని, కలెక్టర్, జెసిలకు తెలిపి ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా సూచించినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాధ బాబు, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ టీ. వీరా రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, పంతులు నాయక్, రామ్మూర్తి నాయక్, లింగాల రవికుమార్, కార్పొరేటర్ నిరంజన్, సీపీఐ నేత మౌలానా, బోడా వెంకన్న, పాపా నాయక్, మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాహ్ చూపిన దాన మార్గం.. వక్ఫ్




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** మనుషులు చేయదగ్గ అత్యుత్తమ ధార్మిక కార్యక్రమం, బాధ్యత...దానం. అందుకే ఇస్లాం ఇలాంటి మంచి పనుల్ని ప్రోత్సహించింది. మనిషిలోని వ్యక్తిగత భావోద్వేగాలను, లోభత్వాన్ని తగ్గించి అతడిని ఉదారుడిగా మార్చింది. దైవ మార్గంలో ఖర్చు పెట్టేందుకు తమ ఆస్తులను దానం చేసే వారు ఎంతో ధన్యులని తెలిపింది. పుణ్యాత్ముల చేత విరివిగా దైవ మార్గంలో దానాలు చేయించింది. ఇలా దైవ మార్గంలో దానం చేసిన ఆస్తులనే వక్ఫ్ ఆస్తులుగా పేర్కొంది. 'వక్ఫ్' ఆస్తులుగా పిలిచే వాటిని దానాల రూపంలో స్వీకరించి పేదల సేవకు ఖర్చు చేయిస్తున్నది. 'ప్రజలంతా దేవుడి కుటుంబమే. ఎవరైతే ఆయన కుటుంబానికి ప్రయోజనం చేకూరుస్తారో.. వారే దేవుడికి ప్రీతిపాత్రులు' అని మహా ప్రవక్త (సఅసం) స్పష్టంగా ప్రవచించారు. 'మీరు అమితంగా ప్రేమించే వస్తువుల్ని అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టనంత వరకు మీరు సత్కార్య స్థాయికి చేరుకోలేరు' అని ఖుర్ ఆన్ లో అల్లాహ్ పేర్కొంటున్నాడు. ఈ అయత్ అవతరించాక అబూ తల్హా అన్సారీ(రజీ) ఇలా అన్నారు... 'హుజూర్..నాకున్న ఆస్తిలో మధురమైన నీటిని అందించే బైరహ్ బావి గల తోట నాకు అత్యంత ప్రియమైనది. దాన్ని నేను అల్లాహ్ మార్గంలో దానం చేస్తున్నాను. దాన్ని మీ ఇష్టం వచ్చిన రీతిలో ఉపయోగించుకోండి' అని. దానికి మహా ప్రవక్త(సఅసం) సమాధానమిస్తూ... తోటలోని ఉత్పత్తిని మాత్రం దానం చేయమని ఆదేశించారు. ఈ దానం ఇస్లాంలో మొట్టమొదటి వక్ఫ్ దానంగా నిలిచిపోయింది. ఈ వక్ఫ్ ఆస్తుల ద్వారా సామూహిక సంస్థలు, సామాజిక సంస్థలు తమ ఆశయాలను, లక్ష్యాలను బాగా నెరవేర్చుకుంటున్నాయి. ఇలా ఇస్లాం చరిత్రలో, సంస్కృతిలో వక్ఫ్ నాటి నుంచి నేటి వరకు కీలక పాత్ర పోషిస్తున్నది. వక్ఫ్ ద్వారా సామూహిక, ప్రజా సంక్షేమ సంస్థలు నెలకొల్పబడ్డాయి. మహా ప్రవక్త స్ఫూర్తితో దాదాపు సహాబీలందరూ తమకున్న ఆస్తిలో ఎంతో కొంత దైవ మార్గంలో వక్ఫ్ ఆస్తిగా మార్చి దైవ మార్గంలో దాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించారు. వక్ఫ్ కు దానం చేసే సంప్రదాయం హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ పాలనలో కొత్తగా మళ్లీ ప్రారంభమైంది. వక్ఫ్ కు దానంగా లభించే భూములకు కొందరు ముహాజిర్లను, అన్సారీలను ఆయన సాక్షులుగా నియమించారు. ఆనాటి నుంచి ప్రభుత్వం పెద్దయెత్తున వక్ఫ్ ఆస్తులను ఏర్పాటు చేసేది. వాటిలో కొన్నింటిని ప్రభుత్వమే ఏర్పాటు చేసేది. మరికొన్నింటిని అమీర్లు, సైన్యాధిపతులు, ఉమ్మత్ లోని ఇతర సంపన్నులు ఏర్పాటు చేసేవారు. వక్ఫ్ దానాలతో పాటు సాధారణ దానాల వల్ల దాతతో పాటు, స్వీకర్త కూడా పుణ్య ఫలితాలు పొందుతారు.

– ముహమ్మద్ ముజాహిద్, 9640622076

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలపై వ్యూహరచన



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ తరపున పోటీ చేస్తున్న మద్రి ప్రకాష్ గెలుపు కొరకు
రాష్ట్ర మాల మహానాడు జాక్ కన్వీనర్ దామల సర్వయ్య తో ఇండియన్ మాల లాయర్ల అసోసియేషన్ %ు% అధ్యక్ష కార్యదర్శులు రెంటాల ఆనంద్, మద్రి ప్రకాష్ లతో పాటు తెలంగాణా ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల ఉమ్మడి జిల్లా బాద్యులు జంగం లక్ష్మణ్ రావు, జమ్మి జైపాల్, సి హెచ్ కనకయ్య లతో పాటు మాల జర్నలిస్టులు లనుండి డి నాగరాజు,అడ్వకేట్స్ పిడతల రామ్మూర్తి, యూ రామకృష్ణ , కే విజయ్, డి రాకేష్ తదితరులతో సమ్మాలోచనలు జరపడం జరిగినది.యావత్ తెలంగాణ మాల లాయర్స్ అందరు మద్రి ప్రకాష్ గెలుపుకు కృషి చేసి స్టేట్ బార్ ఎన్నికల్లో మాలల సత్తా చూపించాలని దామల్ల సర్వయ్య ఆకాంక్షించారు. మాలలు సంగటితం కాకపోతే భవిష్యత్తులో అనేక రకాలుగా ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఉన్న మాల లాయర్లు ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు..
కార్యక్రమంలో దామాల సర్వయ్య ని ఇండియన్ మాల లాయర్ల తరపున మరియు తెలంగాణా మాల ఎంప్లాయిస్ మరియు జర్నలిస్టు ల తరపున సన్మానించడం జరిగినది.

# వనజీవికి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నేతలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటి హరిత వనాల పెంపుకు పునాదులు వేసిన వనజీవి రామయ్యకు టియుడబ్ల్యూజే( ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా వాసిగా ఈ ప్రాంతంలో లక్షలాది మొక్కలు నాటి ఇతరులకు మొక్కలు నాటడం పై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దరిపల్లి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి వనజీవి రామయ్య భౌతికకాయానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్లు తో పాటు , జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు కవి, రచయిత ప్రసేన్ , గోసుల నాగేశ్వరరావు, సుధాకర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం ....

### -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు
### -కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కార్పోరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి కలెక్టరేట్ వద్ద గల సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచంలో మన పిల్లలు దీటుగా నిలబడాలనే లక్ష్యంతో యూకే కేంబ్రిడ్జి కరికులంతో సెడార్ వ్యాలీ పాఠశాల నిర్వహించడం సంతోషమని అన్నారు. సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రజలకు రీజనబుల్ ఫీజులతో హైదరాబాదులోని కార్పొరేట్ స్థాయికి దీటుగా సదుపాయాలతో బోధన అందుతుందని అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పోరేట్ స్థాయిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మించిన తర్వాత నిర్వహణ పకడ్బందీగా చేసేందుకు కూడా ప్రణాళికలు తయారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల పట్ల కమిట్మెంట్ ఉండే పాఠశాలలు రావాలని, తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలని మంత్రి స్కూల్ యాజమాన్యానికి తెలిపారు.
ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ 6 నెలల క్రితం వచ్చినప్పటికీ నేటికి చాలా మార్పు ఈ పాఠశాలలో వచ్చిందని, అందుబాటులో ఉన్న 6 ఎకరాల స్థలంలో స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ తయారు చేయడం ప్రశంసనీయమని ఎంపీ అభినందించారు. ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్ లో కేంబ్రిడ్జి కరికులంతో విద్యా బోధన తీసుకురావడం జరిగిందని అన్నారు.
అంతకుముందు స్కూల్ పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్స్ట్రుమెంట్ ప్లే విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త మాజీ ఇస్రో మిషన్ డైరెక్టర్ డాక్టర్ టి.కె. సుందర మూర్తి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఆర్ అండ్ బి అధికారులు, కరెస్పాండెంట్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత, 'వనజీవి రామయ్య కీ ఘన నివాళి




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పద్మశ్రీ అవార్డు గ్రహీత, 'వనజీవి రామయ్యగా సుపరిచితులైన దరిపల్లి రామయ్య ఇవాళ ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా రెడ్డిపల్లికి చెందిన రామయ్య.. పర్యావరణవేత్తగా, సామాజిక కార్యకర్తగా జీవితాంతం మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం కోసం అంకితమయ్యారు, వారి మరణ వార్త తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు రామయ్యా పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట టీడీపీ నాయకులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, నీరుడు రాంబాబు, రాయప్ప తదితరులు ఉన్నారు.

# జింకలతాండ వేర్ హౌస్ గోదాం సముదాయంలో 2.5 కోట్లతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం....

### -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు
### -రఘునాథపాలెం మండలంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**2.5 కోట్లతో వేర్ హౌస్ గోదాం సముదాయం లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
శనివారంహౌమంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి రఘునాథపాలెం మండలంలో పర్యటించారు.హౌ జింకలతండ గ్రామంలో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సముదాయంలో 2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు,హౌసి.ఆర్.ఆర్. నిధులు కోటి 50హౌ లక్షలతో జింకల తండ రోడ్డు నుండి పోలీస్ ఫైరింగ్ రేంజ్ వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మండలంలో ఉన్న భూముల వివరాలు అందించాలని అన్నారు. 2.5%ష్ట్ర% కోట్లతోహౌఅంతర్గత రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని, అదే విధంగా రెడ్కో తో చర్చించి గోదాం పైనహౌ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.హౌ మండల హెడ్ క్వార్టర్ లో గోదాములకు మరింత డిమాండ్ వస్తుందని, సమీపంలో మరింత సామర్థ్యంతో గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేయాలని అన్నారు. అనంతరం మంత్రి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాం సముదాయ ప్రాంగణంలో మొక్కను నాటారు.
హౌ ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం తహసీల్దార్ విల్సన్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



# పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటాలి.....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు.

పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు.

గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు.

వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు.

వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- ఖమ్మం ప్రకాష్ నగర్ లో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం
- దొరన్న కాలనీలో పెండింగ్ రోడ్డు పనులకు కోటి రూపాయలు మంజూరు
- ఖమ్మం నగరంలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవం, దొరన్న కాలనీలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
దొరన్న కాలనీలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం మంత్రిహో తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం నగరంలో పర్యటించారు.

ముందుగా ప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన తదుపరి ఖమ్మం నగర 58వ డివిజన్ దొరన్న కాలనీ లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా దొరన్న కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలోహో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,హో దొరన్న కాలనీలో కావలసిన మేరకు పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మొదటి విడతలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని పేదలకుహోదశల వారీగా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

దొరన్న కాలనీలో ప్రజలకు అవసరమైన అన్ని పనుల, వసతులను ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేసుకుంటామని అన్నారు. పేదల కోసం ప్రతిపాదించిన ప్రతి పని పూర్తయ్యేందుకు ఎంపీతో కలిసి కృషి చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గత 16 నెలలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు.హో సి.ఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ దొరన్న కాలనీలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మంత్రి రోడ్డు నిర్మాణ పనులు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరం నలుమూలల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం, వెలుగుమట్ల అర్బన్ పార్క్, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి చేపట్టారని మేయరు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, 58వ డివిజన్ కార్పొరేటర్ దొరేపల్లి శ్వేత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీ ఉల్లా, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తి స్థాయి లో కొనుగోలు చెయ్యాలని వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామం, చిలకటోని పల్లి లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తేమ రాగానే వడ్లు కాంట వేయాలని, కొనుగోలు చేసిన దాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపి ఎంఎస్ లో నమోదు చెయ్యాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు చేసిన 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినందువల్ల, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని, వేసవికాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండేలా గ్రీన్ టెంట్ చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. చిన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా 500 రూ, బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో, 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాలో డబ్బులు పడతాయని అన్నారు.



రైతు ఖాతాల్లో జమ చేయడానికి రైతుల యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఏఈవోలతో ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, అలాగే మీ యొక్క ఫోన్ నెంబరు కూడా ఇవ్వాలని సూచించారు. మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్మాలని పేర్కొన్నారు. డిపిఎం అరుణ మాట్లాడుతూ, రైతుల నుండి సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా...? అని ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిల్వ చేసిన ధాన్యం రాశులను, సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కొత్త కాపు రామకృష్ణారెడ్డి, వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్. జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు), గ్రామ మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరి రామచంద్రయ్య, మెరుగు పెద్ద కుర్మన్న, సాకే వెంకటయ్య (మాజీ టిసి), పట్నం సత్తన్న, సుంకరి యాదయ్య, విక్రమ్ రెడ్డి, ఎంపి.రాములు, బొడ్డన్న, జిఎల్.అనంత రెడ్డి, జిఎల్.మహేశ్వర్ రెడ్డి, దిండు వివేక్ సాగర్, కావలి రాజు, వడ్డే శేఖర్, డీలర్ శ్రీనివాస్, దయ్యాల శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, ఐకెపి సిబ్బంది డీపీఎం అరుణ, ఏపిఎం నాగమణి, సీసీ రాణి, అధ్యక్షురాలు విజయ లక్ష్మి, మార్కెట్ కమిటీ మెంబెర్స్, డి.అనిత (విఓఏ), జి.శాంతమ్మ, టి.రాధా, డి.హేమలత, నరాల లక్ష్మి, ఆవుల శాంత, అనిత, సి.మహేశ్వరి, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

## ఇరుముడి ధరించి హనుమాన్ భక్తులు కొండగట్టు పయనం

**తెలంగాణ ముచ్చట్లు :** అల్లాదుర్గం మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతిని భక్తులు, ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాల ధరించిన భక్తులు 21 రోజులపాటు భక్తి శ్రద్ధలతో దీక్షను పూర్తిచేసిన హనుమాన్ భక్తులు రామ్ గారి ప్రేమ్ కుమార్ గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో.. ఇరుముడి కట్టుకొని కొండగట్టు అంజన్న సన్నిధికి పయనమయ్యారు. ఈ సందర్భంగా హనుమాన్ మందిర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, వేణు, అభిలాష్ ,ప్రశాంత్, శ్రీకాంత్, శివప్రసాద్ ,నిఖిల్, అరుణ్ ,పాండు ,సుశాంత్, ప్రశాంత్ లు ఉన్నారు.

# గజ్వేల్ లో...వక్ఫ్ బోర్డు చట్టం సవరణకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో నిరసన





**తెలంగాణ ముచ్చట్లు :**
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా శనివారం గజ్వేల్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ నూతనంగా తెచ్చిన చట్టంతో వక్ఫ్ బోర్డ్ భూములు పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని విమర్శించారు. అయితే కేంద్రం వక్ఫ్ బోర్డు నూతన చట్టాన్ని విరమించుకునే వరకు సిపిఐ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు కలుపుకొని ఆందోళనలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా కేంద్రలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి పదేండ్లు కాగా, ప్రతి ఏటా ఇస్తానన్న కోటి ఉద్యోగాలు ఏమయ్యాయిని నిలదీశారు. పదేండ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, గ్యాస్ సిలిండర్ రేటు పెంచి పేదల నడ్డి విరిచినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రైతులకు మద్దతు ధర ఇస్తానని చెప్పి నల్ల చట్టాలు తెచ్చిన బిజెపి సర్కార్ అన్నదాతలకు పూర్తిగా అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. అధికార%శీ% అడ్డుపెట్టుకొని కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాల పేరిట విడదీస్తున్న బిజెపి సర్కార్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, చింత శ్రీను, కానుగుల రమణాకర్, హమాలి కార్మికులు మల్లేశం, బోల్ల సాయిలు, మొట్ట శీను, జోగు లక్ష్మణ్, సత్తయ్య, శంకరయ్య, రామచంద్ర స్వామి, పిట్ల ఎల్లం, దాసరి రాజయ్య, మెతుకు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... కబడ్డీ క్రీడా పోటీలు

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**తెలంగాణ ముచ్చట్లు :** మహనీయుల జయంత్యోత్సవాల సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లిలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ చాంపియన్ షిప్ ట్రోఫీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పురుషుల విభాగంలో జిల్లా స్థాయిలో 26 మండాలాలు నుండి క్లబ్ టీంలు, మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో పది జిల్లాల నుండి ఆహ్వానిత కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత యువతలో చక్కటి ప్రతిభ దాగి ఉందని, క్రీడల్లో రాణించి సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ గుప్త, గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగా మల్లేశం, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివ కుమార్, సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకారం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు సుంచు యాదగిరి, ఆర్ అండ్ ఆర్ కాలనీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గూడూరి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గూడూరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తెలంగాణ ముచ్చట్లు :**
అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీని అనుసరిస్తే గోచి కట్టుకోవాలని, అంబేద్కర్ ను అనుసరిస్తే సూటు, బూటు వేసుకోవాలన్నారు. ఒక మాదిగ బిడ్డ నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిందని, ఆమె ఎవరో కాదు నా సతీమణి అని అన్నారు. భార్యా పిల్లలను కూడా పట్టించుకోకుండా ఈ సమాజం కోసం పాటుపడ్డ మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తల్లి పేరు సక్పాల్ నా బిడ్డ పేరు పెట్టుకున్నానని, అంబేద్కర్ సతీమణి తీవ్రమైన పేదరికాన్ని ఎదుర్కొంటూ ఆయనకు సహకరించిందని, మహనీయులు పుట్టిన మాసం ఏప్రిల్ నెల నని , అందరూ అంబేద్కర్ మాలలు వెయ్యాలని అన్నారు. మాదాపూర్ గ్రామంలో పుట్టినందుకు గ్రామం గర్వపడే విధంగా బతికినానని, మందకృష్ణ మాదిగ అన్నట్లు నేను దళిత అల్లుడ్ని అని అన్నారు. ప్రతి ఇంటికి జై భీమ్ అని రాసి ఉండాలని, హెలిక్యాప్టర్ నేను ఎక్కితే వాళ్ల కళ్ళ మండినాయని,హెలిక్యాప్టర్ నే కొంటానని చెప్పినానని అన్నారు. మాదాపూర్ గ్రామ తలరాత మార్చి చూపిస్తానని, అంబేద్కర్ ను ఓడ గొట్టిన అణగారిన వర్గాల కోసమే బతికిండని,అంబేద్కర్ జయంతి దుర్గమ్మ పండుగ చేసినట్లు చేయాలని, మీరు వేసిన తెల్ల బట్టలు ఇట్లనే కనిపించాలన్నారు.మన మహనీయుల చరిత్రలను తర్వాత తరాలకు అందించాలని కోరుకుంటూ విగ్రహం ఏర్పాటుకు సహకరించిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాగాని హరి శంకర్ గౌడ్ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ...



**తెలంగాణ ముచ్చట్లు :** .ఆలేరు పట్టణానికి చెందిన క్రీ.శే కొత్తూజు శ్రీధర్ చారి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో ఆ విషయం తెలుసుకున్న జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ, 50కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ జరిగిన సంఘటన విషయములో చింతిస్తూ,రాబోయే రోజులలో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండదండాలుగా ఉ ఒంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు పేరపు ఆనంద్ అధ్యక్షులు మైదాం భాస్కర్ చైర్మన్ కుంతావత్ కమలాకర్ కన్వీనర్ మరియు సంస్థ సభ్యులు జూకంటి సిద్దులు జూకంటి సంపత్ ఊళ్లోజు సురేష్ బల్ల హరీష్ జూకంటి క్రిష్ణ మద్దూరి శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య మృతి

## – మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు** దార్శనికుడు, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితమిచ్చిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వనజీవి రామయ్య గారు 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదంతో కోట్లాది మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో వెలకట్టలేని సేవలు అందించారన్నారు. ఆయన హరితయాత్ర దశాబ్దాల కాలంగా కొనసాగిందన్నారు. ఆయన మృతితో పర్యావరణ ఉద్యమానికి తీరని లోటు అని నామ పేర్కొన్నారు. వనజీవి రామయ్య సేవలు చరిత్ర లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా చేసిన పలు సేవ కార్యక్రమాల్లో వారు పాలు పంచుకున్నారని, నాడు వారు చేసి సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. వనజీవి రామయ్య గారు తన జీవితాన్ని పచ్చదనానికి అంకితం చేసి, యావత్తు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బేతుపల్లి అంకమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తుమ్మల



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో శనివారం అంకమ్మ తల్లి తిరుణాల ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంకమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు అనంతరం కమిటీ సభ్యులు మంత్రి తుమ్మలను సన్మానించారు.
మంత్రి తుమ్మల వెంట సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, బేతుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు ఆలయ కమిటీ సభ్యులు చల్లగుండ్ల లోకేశ్వరరావు, అజయ్ బాబు, కొప్పుల శ్రీను, సాంబశివరావు, కొప్పులు ప్రవీణు తదితరులు ఉన్నారు.

# శంకర్పల్లి మండలంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి...



**తెలంగాణ ముచ్చట్లు :**
అంబేద్కర్ జయంతి ఉత్సవాలు శంకర్పల్లి మండలంలో ఘనంగా జరుపుకోవాలని జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత తొండ యాదయ్య అన్నారు, శనివారం అయినా శంకరపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా జయంతి ఉ త్సవాలు జరుపుకోవాలని కోరారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ పౌరులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు

# సినిమా



## ఈ ముద్దుగుమ్మలు స్టెప్పులేస్తే సినిమా హిట్ అవ్వాల్సిందే..

తెలుగు ఇండస్ట్రీలో హీరోలకే కాదు.. హీరోయిన్లకూ ఓ వెర్షన్ మాస్ క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా డ్యాన్స్ పాటల్లో తమ ఎనర్జీ, ఎక్స్‌ప్రెషన్లతో వెండితెరపై మెరుస్తూ ఉంటారు. అలాంటి స్టెప్పులతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న టాప్ స్టార్ హీరోయిన్లలో సమంతా రూత్ ప్రభు, తమన్నా భాటియా ముందు వరుసలో నిలిచారు.తమన్నా నటించిన ఆజ్ కి రాత్ పాట ఇప్పటికీ యూత్ ఫేవరెట్. ఆమె వేసిన స్టెప్పులు, స్క్రీన్ మీద చూపిన ఎనర్జీ అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసాయి. ఎంత మంది హీరోయిన్లు వచ్చినా ఈ పాటలో ఆమె వేసిన స్టెప్పులకు వచ్చిన క్రేజ్ మరో లెవెల్ లో ఉంటుంది. అలాగే సరిలేరు నీకెవ్వరులో మహేష్ బాబుతో చేసిన స్పెషల్ సాంగ్ కూడా భారీ హిట్టే. ఈ పాటలో ఆమె గ్లామర్, గ్రేస్ మిక్స్ అయిన డ్యాన్స్ స్టెప్పులు అభిమానుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక సమంతా విషయానికి వస్తే.. ఊ అంటావా మామా పాట ఆమె కెరీర్‌లో ట్రెండింగ్ మైలురాయిగా నిలిచింది. పుష్ప సినిమాలో అల్లు అర్జున్‌తో కలిసి ఆమె చేసిన ఈ స్పెషల్ సాంగ్ యూట్యూబ్, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఈ పాటలో సమంత డాన్స్‌కి అద్భుతమైన ఫ్లెక్సిబిలిటీ, గ్రేస్, కంట్రోల్ కనిపించాయి. పాట స్టార్ట్ అయిన దగ్గర నుంచి ఎండ్ వరకు ఆడియన్స్ ఫుల్ అటెన్షన్ ఆమె పర్ఫార్మెన్స్ మీదే. తమన్నా, సమంతా ఇద్దరూ నటనలోనే కాదు.. డ్యాన్స్‌లోనూ టాప్ క్లాస్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. వీరి పాటలు సినిమాలకి ప్లస్ పాయింట్‌గా మారాయి. స్క్రీన్ మీద వారు స్టెప్పుల మీద పెట్టే కంట్రోల్, ఫీలింగ్ ఎలివేట్ చేసే మ్యానర్ యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యింది. ప్రేక్షకుల డిమాండ్‌కు తగినట్టే వీరి సాంగ్స్ ప్లేలిస్టుల్లో ఎప్పటికీ టాప్‌లో ఉంటాయి. తమన్నా డ్యాన్సింగ్ డివాగా పేరు సంపాదించగా.. సమంతా గ్లామర్ ఐకాన్‌గా నిలిచారు. వీరి స్పెషల్ సాంగ్స్‌కి యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్ వస్తుండటం సోషల్ మీడియాలో వావ్ కామెంట్స్ రావడం చూస్తే వీరి క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.



## ప్రతి రోజూ పచ్చి బీట్ రూట్ తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



బ్యూటీ సీక్రెట్ అంటే చాలా మందికి ముఖానికి వేసే క్రీములు, మాస్కులు గుర్తుకు వస్తాయి. కానీ అందం శాశ్వతంగా మెరవాలంటే శరీరాన్ని లోపల నుంచి ఆరోగ్యంగా ఉంచడం తప్పనిసరి. అలాంటి సహజ ఆహారాల్లో బీట్‌రూట్‌కు ప్రాధాన్యం చాలా ఎక్కువ. బీట్‌రూట్ ఆరోగ్య ప్రయోజనాలు అందరికీ తెలిసిందే కానీ దీనిని రోజూ తీసుకోవడం వల్ల చర్మానికి కలిగే లాభాల గురించి చాలా మందికి పూర్తిగా తెలియదు. ఇందులో నీటి శాతం, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంతో పాటు ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది. బీట్‌రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరానికి తేమను అందించడంలో సహాయకారిగా పనిచేస్తుంది. చర్మంలో తేమ తగ్గిపోయినప్పుడు అది పొడిగా మారి, ముడతలు ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో బీట్‌రూట్‌ను తీసుకోవడం ద్వారా సహజమైన తేమను చర్మానికి అందించవచ్చు. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ.. ప్రకాశవంతంగా మెరిపించేలా చేస్తుంది.

బీట్‌రూట్‌లో సహజంగా ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై వచ్చే చర్మ దద్దుర్లు, ఎరుపుదనం, వాపు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. చర్మానికి మృదుత్వాన్ని ఇవ్వడమే కాకుండా చర్మం ప్రశాంతంగా కనిపించేలా చేస్తుంది. అలెర్జీకి గురయ్యే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు దీనిని ఆహారంగా చేర్చితే మంచి ఉపశమనం పొందవచ్చు.చర్మానికి కావలసిన కొల్లాజెన్ అనే ప్రొటీన్ శరీరంలో తగ్గిపోయినప్పుడు, ముడతలు, నిగారింపు లోపాలు వస్తాయి. బీట్‌రూట్‌లో ఉన్న విటమిన్ సి, విటమిన్ ఇ వంటి పోషకాలు కొల్లాజెన్‌ను సహజంగా ఉత్పత్తి చేసేలా చేస్తాయి. ఇది చర్మాన్ని నిగారింపుగా, దృఢంగా ఉంచడంలో తోడ్పడుతుంది. వయస్సు పెరిగినప్పటికీ చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొల్లాజెన్ స్థాయి సమతుల్యంగా ఉండటం అవసరం.

బీట్‌రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నివారించి, చర్మాన్ని బయటి కాలుష్యం నుండి రక్షిస్తాయి. ఫలితంగా చర్మంపై ముడతలు లేదా వృద్ధాప్య లక్షణాలు వేగంగా కనిపించే అవకాశం తగ్గిపోతుంది. రోజూ బీట్‌రూట్ తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా ప్రకాశవంతంగా ఉంటుంది.

మన శరీరంలో రోజూ అనేక రసాయనాలు, మలినాలు పేరుకుంటాయి. వీటిని బయటకు పంపించే గుణం బీట్‌రూట్‌లో ఉంటుంది. ఇది సహజ డిటాక్సిఫికేషన్ ఏజెంట్‌లా పనిచేస్తూ కాలేయాన్ని శుభ్రపరచుతుంది. ఈ చర్యల వల్ల శరీరం లోపల శుభ్రంగా ఉండటం వల్ల చర్మం పైకి మెరుస్తుంది. అంతర్గత ఆరోగ్యం మెరుగైతే అది బయటకు ప్రతిఫలించి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపిస్తుంది. చర్మానికి ప్రకాశం రావాలంటే హార్మోన్లు సమతుల్యంలో ఉండాలి రక్తప్రసరణ బాగా జరగాలి. బీట్‌రూట్ ఈ రెండింటికీ సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు శరీరానికి అవసరమైన ఐరన్‌ను అందిస్తూ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఫలితంగా చర్మానికి తగినంత ఆక్సిజన్ చేరి సహజంగా ప్రకాశవంతంగా తయారవుతుంది.ఇలా బీట్‌రూట్‌ను రోజూ ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు అందం కూడా మెరుస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషకాలన్నింటినీ అందిస్తూ సహజంగా చర్మాన్ని మెరిసేలా ఉంచుతుంది. మార్కెట్‌లో దొరికే క్రీములు, మాస్కులతో కాదు.. ఇలా ఆహారంతో అందం పొందడమే నిజమైన బ్యూటీ టిప్.

## రూ. 6 వేలకే ఓలా ఈవీ స్కూటర్ మీ సొంతం..



ఓలా ఈవీ స్కూటర్ ఎస్1ఎక్స్ ఫీచర్లు, బ్యాటరీ ప్యాక్ విషయానికి వస్తే ఈ స్కూటర్‌లో బ్లూటూత్ కనెక్టివిటీ, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, డిజిటల్ స్పీడోమీటర్ వంటి ఫీచర్లు ఆకట్టుకుంటాయి. అలాగే పనితీరు విషయానికి వస్తే ఈ స్కూటర్ 3కేడబ్ల్యూ గరిష్ట శక్తితో ఎలక్ట్రిక్ మోటారు, 3 కేడబ్ల్యూహెచ్ సామర్థ్యం ఉన్న లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అలాగే ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 190 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది.మన దేశంలో ఓలా కంపెనీ చాలా ఈవీ స్కూటర్లు అందుబాటులో ఉంచింది. అయితే అన్ని వెర్షన్‌ల ఈవీ స్కూటర్ల కంటే ఓలా ఎస్1 ఎక్స్ ధర పరంగా చాలా సౌకర్యంగా ఉంటుంది. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలను దృష్టి పెట్టుకుని ఈ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. తక్కువ ధరకు మంచి రేంజ్, పనితీరును అందించే ఎలక్ట్రిక్ స్కూటర్ ఓలా ఎస్1ఎక్స్ అని నిపుణులు చెబుతున్నారు. భారత మార్కెట్లో ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ. 89,999. ముఖ్యంగా దూర ప్రయాణాలకు అనువైన స్కూటర్‌గా ఓలా ఎస్1ఎక్స్ ఉంది.

సూపర్ ఆఫర్ ఇదే ఓలా ఎస్1ఎక్స్ స్కూటర్‌ను ఫైనాన్స్ ప్లాన్ కింద ఈఎంఐపై కొనుగోలు చేయవచ్చు. అయితే మీరు ముందుగా రూ. 6,000 డౌన్ పేమెంట్ చెల్లించి ఈ స్కూటర్‌ను సొంతం చేసుకోవచ్చు. అయితే మిగిలిన సొమ్మును రాబోయే 3 సంవత్సరాలకు ఏడాదికి 9.7 శాతం వడ్డీ రేటుతో సులభంగా రుణం అందిస్తారు. 36 నెలలపాటు నెలకు రూ. 2877 ఈఎంఐ కింద చెల్లించాల్సి ఉంటుంది. అయితే వడ్డీ రేటు అనేది మీరు ఉండే నగరంతో పాటు బ్యాంకునకు అనుగుణంగా మారుతూ ఉంటుంది.

## ఐపీఎల్ చరిత్రలోనే అద్భుతం.. తొలి ప్లేయర్‌గా మిస్టర్ కూల్..




ఐపీఎల్ 2025లో 5 సార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి దారుణంగా ఉంటుందని ఎవరూ ఊహించి ఉండరు. మరీ ముఖ్యంగా సీజన్ మధ్యలో ఎంఎస్ ధోని మళ్ళీ జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఎవరూ ఊహించి ఉండరు. కానీ, ఇప్పుడు అందరూ ఊహించనిది చోటు చేసుకుంది.ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్ ఎంఎస్ ధోని మరోసారి చెన్నై జట్టుకు కెప్టెన్ అయ్యాడు. దీంతో, ఐపీఎల్‌లో ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విచిత్రం చోటు చేసుకుంది. దీంతో, ఐపీఎల్ చరిత్రలో కెప్టెన్సీ వహించిన తొలి అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ధోని రికార్డు సృష్టించాడు.అవును.. ఐపీఎల్ చరిత్రలో ఒక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి అన్‌క్యాప్డ్ ఆటగాడిగా ఎంఎస్ ధోనీ నిలిచాడు. నిజానికి, 5 సంవత్సరాల క్రితం అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన ఆటగాళ్లను లేదా 5 సంవత్సరాలుగా ఏ అంతర్జాతీయ ప్లేయింగ్ ఎలెవెన్‌లో భాగం కాని ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ ప్లేయర్‌లుగా పరిగణిస్తారు. టీమిండియా తరపున దాదాపు 500 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ధోని 2020 ఆగస్టులో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. కానీ, జులై 2019 తర్వాత అతను ఏ అంతర్జాతీయ మ్యాచ్ ఆడలేదు. ఇలాంటి పరిస్థితిలో చెన్నై ధోనిని అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా జట్టులో రిటైన్ చేసుకుంది.దీంతో పాటు ఐపీఎల్‌లో అత్యంత పెద్ద వయసు కెప్టెన్‌గా ధోనీకి గుర్తింపు కూడా ఉంది. ధోని ప్రస్తుతం 43 సంవత్సరాల 278 రోజుల వయస్సుతో తన పాత రికార్డును తానే బద్దలు కొట్టాడు. అంతకుముందు, 2023 ఐపీఎల్ ఫైనల్‌లో జట్టుకు నాయకత్వం వహించాడు. అతని వయస్సు 41 సంవత్సరాల 325 రోజులు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in